

# సూర్య


నేటి దినపత్రిక

www.suryaa.com

నిజామాబాద్

కామారెడ్డి

శుక్రవారం 9 మే 2025 4 పేజీలు



# పేదవాడి ఫ్రిడ్జ్‌లకు భలే గిరాకీ...!!





## - రంజన్ల, కుండల కొనుగోలుపై ప్రజల ఆసక్తి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:**

వేసవి ఎండలు ముదురుతుండడంతో చల్లటి నీటితో దాహం తీర్చుకోనాలనుకునేవారు పేదవాడి ఫ్రిడ్జ్ భావించే రంజన్లకు, కుండలకు భలే గిరాకీ పెరిగింది. సహజంగా వేసవిలో చల్లటి నీరు తాగాలనుకునేవారు ఎక్కువ. ఆహారం లేకపోయినా పర్వాలేదు కానీ చల్లటి నీరు తాగడానికి ప్రజలు ఎక్కువగా ఇష్టపడతారు. బాగా డబ్బున్న వారు ఫ్రిడ్జిలు ఉపయోగిస్తున్న మధ్య తరగతి వారు, పేదవారు చల్లటి నీరు తాగడం కోసం రంజన్లను, కుండలను కొనుగోలు చేయడానికి ఆసక్తి కనబరుస్తున్నారు. రంజన్లు ప్రత్యేకమైన మట్టితో తయారుచేస్తాడంతో దాంట్లో నీరు చల్లగా ఉంటుంది. తక్కువ నీటిని నిల్వ చేయడం కోసం మట్టి కుండలను కొనుగోలు చేస్తారు. 2లో

### రాజీవ్ యువ వికాసం దరఖాస్తులను పరిశీలించి

## లక్ష్యానికి అనుగుణంగా లబ్ధిదారుల ఎంపిక

### - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన రాజీవ్ యువ వికాసం దరఖాస్తులను పరిశీలన చేసి లక్ష్యానికి అనుగుణంగా లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లు, ఉపాధి హామీ పథకం అంశాలపై సంబంధిత ఎంపీడీఓ, ఏపిఒ, సిడిపిఒ, తదితరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో రాజీవ్ యువ వికాసం పథకం క్రింద 44,655 దరఖాస్తులు రావడం జరిగాయని, ఆయా దరఖాస్తులను పరిశీలించి, అర్హత మేరకు 50 వేల రుణం కంటే ఎక్కువ ఉన్న రుణ దరఖాస్తులను సంబంధిత బ్యాంకు లకు రేపటిలోగా జాబితాలను పరిశీలనకు పంపించాలని తెలిపారు. అట్టి జాబితాలను బ్యాంకు అధికారులు పరిశీలించి ఈ నెల 14 లోగా పూర్తి చేయడం జరుగుతుందని, ఈ నెల 20 లోగా మండల కమిటీలు అట్టి దరఖాస్తులను, జాబితాలను పరిశీలన చేసి జిల్లా కమిటీకి పంపించడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి జాబితాలను జిల్లా కమిటీ పరిశీలించి 30 లోగా జిల్లా మంత్రికి జాబితాలను మంజూరు నిమిత్తం సిఫారసు చేయడం జరుగుతుందన్నారు. జూన్ 2 నాటికి అట్టి (మిగతా 2లో)




### లైసెన్స్ ల్యాండ్ సర్వేయర్ల శిక్షణకై

## దరఖాస్తుల ఆహ్వానం

### - కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



లైసెన్స్ ల్యాండ్ సర్వేయర్ల శిక్షణ కోసం ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు మీ సేవ కేంద్రాలలో ఈ నెల 17వ తేదీ లోపు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా భూమి సర్వే అంటే భూమి రిజిస్ట్రేషన్ కోసం వెళ్లే ప్రతి దరఖాస్తు దారుడు సీఎస్ఎస్ఎల్ఆర్ ద్వారా తెలియజేయబడిన తేదీ నుండి సర్వే/సబ్ డివిజన్ మ్యాప్‌ను కూడా సమర్పించాల్సి ఉంటుందన్నారు. అయితే సర్వే, ల్యాండ్ రికార్డ్స్ విభాగంలో అర్హత కలిగిన సర్వేయర్లు సరిపడా (మిగతా 2లో)

## ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించిన పోచారం

**సూర్య - బాన్సువాడ**

బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండలం తగిలెపల్లి గ్రామం లో నూతనంగా ఏర్పాటు చేసిన చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని గురువారం రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహా దారులు బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి ఆవిష్కరించారు. ఈ (మిగతా 2లో)



# ఆపరేషన్ సిందూర్ కు మద్దతుగా ఈ నెల 9న తెలంగాణ జాగృతి భారీ ర్యాలీ

**- పీపుల్స్ ప్లాజా నుంచి 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ**

**- పాల్గొననున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ఉగ్రవాదాన్ని అంతం చేయాలన్న లక్ష్యంతో భారత సైన్యం మొదలుపెట్టిన ఆపరేషన్ సిందూర్ కు మద్దతుగా ఈ నెల 9వ తేదీన భారీ ర్యాలీ చేపట్టనున్నట్టు తెలంగాణ జాగృతి సంస్థ ప్రకటించింది. శుక్రవారం నాడు సాయంత్రం 6 గంటలకు పీపుల్స్ ప్లాజా నుంచి 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం వరకు సాగనున్న ఈ ర్యాలీకి తెలంగాణ జాగృతి సంస్థ అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నేతృత్వం వహించనున్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా సాగుతున్న ఆపరేషన్ సిందూర్ ను ప్రతి ఒక్కరూ బలపరచాల్సిన అవసరం ఉందని, ఉగ్రవాదంపై వీరోచితంగా పోరాడుతున్న భారత



సైన్యానికి ప్రజలంతా దన్నుగా నిలవాలని తెలంగాణ జాగృతి సంస్థ విజ్ఞప్తి చేసింది. అందులో భాగంగా భారత సైన్యానికి మద్దతుగా నిర్వహిస్తున్న ర్యాలీకి ప్రజలు, యువత పెద్ద ఎత్తున తరలి రావాలని తెలంగాణ జాగృతి పిలుపునిచ్చింది.

# విద్యార్థి దశ ఎంతో ఉత్తమమైనది

**- రిటైర్డ్ ఆర్ సిఓ**

**సూర్య- బిక్కనూర్**



విద్యార్థి దశ ఉత్తమమైనదని రిటైర్డ్ ఆర్ సిఓ తులసిదాస్ అన్నారు. గురువారం మండల కేంద్రం శివారులోని స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల 2003 -04 సంవత్సరపు పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గురుకులాల సాంఘిక సంక్షేమ మాజీ రీజినల్ కోఆర్డినేటర్ తులసీదాస్ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే విద్యతో పాటు క్రమశిక్షణను అలవార్చుకుంటే జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదుగుతారన్నారు. అనంతరం గురుకులాల మాజీ రీజినల్ స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ బి.ఆర్. నర్సింగ్ రావు మాట్లాడుతు విద్యార్తులకు జీవితంలో ఒకేసారి పాఠశాల దశ వస్తుందని ఇలాంటి దశ అనేది కళాశాల దశలో రాదని అన్నారు.విద్యార్థి జీవితానికి ప్రాథమిక దశ అనేది ముఖ్యమని అన్నారు.ఉమ్మడి జిల్లాలో బిక్కనూరు గురుకుల పాఠశాల అంటే మంచి పెరుగాంచిన పాఠశాల అనీ ఈ పాఠశాలలో చదివిన విద్యార్థిని విద్యార్థులు టీచర్స్,ఇంజనీర్స్,డాక్టర్స్ లతో పాటు వివిధ వృత్తుల్లో ఉద్యోగాలు చేస్తున్నరన్నారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ ఉదయ్ భాస్కర్, జూనియర్ లెక్చరర్ లైన నగేష్,రమేష్ కుమార్,విజయ్ కుమార్, కొండూరి రామచంద్ర బాబు, సూపరింటెండెంట్ శ్రీనివాస్, శివరాం పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న జుక్కల్ మాజీ ఎమ్మెల్యే

**సూర్య నిజాంసాగర్**



మండలంలోని వడ్డేపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని చెరువు ముందు తండాలో గురువారం జరిగిన వివాహ వేడుకల్లో జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హనుమంత్ షిండే పాల్గొన్నారు.చెరువు ముందు తండా కు చెందిన టిఆర్ఎస్ నాయకుడు బాబ్యానాయక్ కూతురి వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మధువరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు నిజాంసాగర్ మాజీ ఎంపీపీ పట్లోళ్ల జ్యోతి దుర్గారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మనోహర్, సీనియర్ జర్నలిస్టు ఆశన్న, అచంపేట్ సొసైటీ చైర్మన్ నరసింహారెడ్డి, మాజీ సర్పంచులు రమేష్ గౌడ్, కమ్మరి కత్త అంజయ్య, అంజనాద్రి టెంపుల్ వ్యవస్థాపకులు పట్లోళ్ల కిషోర్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, మాజీ ఎంపిటీసీ దేవదాస్,చింతకాయల ఎల్లయ్య, బాబు బాయ్, బాలకృష్ణ, జగన్ గౌడ్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## తూకం చేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలి తహసిల్దార్ బిక్షపతి

**సూర్య నిజాంసాగర్**



తూకం చేసిన వరి ధాన్యాన్ని వెను వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని, లారీల కొరత లేకుండా చూసుకోవాలని నిజాంసాగర్ తహసిల్దార్ బిక్షపతి అన్నారు. గురువారం మండలంలోని మల్లూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మల్లూరు గ్రామంలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. కొనుగోలు కేంద్రంలో ధాన్యం తూకం వేగవంతం చేయాలని సొసైటీ సిబ్బందికి సూచించారు. కొనుగోలు కేంద్రంలో ధాన్యం తూకం చేస్తున్న తీరును పరిశీలించారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు సహకార సంఘం కార్యదర్శి సాయిలు, విట్టల్ సత్యనారాయణ, రాజు లతో పాటు రైతులు ఉన్నారు.

## ఇందిరమ్మ కమిటీల్లో చోటు కల్పించాలి

**సూర్య - బాన్సువాడ**



ఇందిరమ్మ ఇళ్ల కమిటీలలో చోటు కోసం కాంగ్రెస్ నాయకులు పోటీ పడుతున్నారు. పదేళ్ల తరువాత పార్టీ అధికారంలోకి రావడం, ఇప్పట్లో స్థానిక సంస్థల ఎన్నికలు లేకపోవడంతో ఈ కమిటీలలో నైనా చోటు కల్పించుకోవాలని తమ ప్రయత్నాలు చేస్తున్నారు. బాన్సువాడ నియోజకవర్గం మోస్రా మండలకేంద్రంలో గురువారం యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఇంతియాజ్ ఆధ్వర్యంలో పాత కాంగ్రెస్ కార్యకర్తలకు, నాయకులకు ఇందిరమ్మ ఇళ్ల కమిటీలలో చోటు కల్పించకపోవడం పై రోడ్డెక్కి నిరసన తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీకి కష్టకాలంలో సేవలందిస్తూ వచ్చిన పాత కార్యకర్తలకు, నాయకులకు పక్కన పెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. మొదటినుంచి కాంగ్రెస్ పార్టీలో సేవలందిస్తున్న వారిని పక్కన పెట్టడం విచారకరమన్నారు. పార్టీని నమ్ముకున్న వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో బిసి సెల్ అధ్యక్షుడు శ్రీనివాసన్ గౌడ్, నాయకులు నర్సారెడ్డి, సాయిలు, పోచయ్య, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలలో రక్తహీనత తలెత్తకుండా చూడాలి

**సూర్య- బిక్కనూర్**



పిల్లలలో రక్తహీనత సమస్యలు తలెత్తకుండా వైద్య సిబ్బంది సలహాలు సూచనలు పాటించి బలమైన పౌష్టికాహారాన్ని తీసుకో వాలని, మండల వైద్యురాలు హేమీమా చెప్పారు. గురువారం అంతర్జాతీయ తలసి మియా నివారణ దినోత్సవాన్ని పురస్కరిం చుకొని తలేసే మియా లక్షణాలు ఉన్న చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రక్తహీనత వల్ల తలేసేమియా వ్యాధి వ్యాప్తి చెందుతుందని, దీనిని అధిగమించేందుకు పాలు, ఆకుకూరలు, బలమైన పౌష్టికాహారాన్ని తీసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, ఫార్మసిస్ట్ వనశ్రీ, ఫార్మసిస్ట్ స్వామి, వైద్య సిబ్బంది, చిన్నారులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు

## నిజాంసాగర్ లో అలరించిన కుస్తీ పోటీలు

**సూర్య నిజాంసాగర్**

మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన కుస్తీ పోటీలు రసవత్తరంగా కొనసాగి అందరిని అలరించి ఆకట్టుకున్నాయి. కుస్తీ పోటీలో పాల్గొనేందుకు వివిధ గ్రామాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావడంతో కుస్తీ పోటీలు రసవత్తరంగా కొనసాగాయి ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు డబ్బులను నగదు బహుమతిగా అందజేశారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజు, రాములు లతోపాటు గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు,



## ఘనంగా రేణుక ఎల్లమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన

**సూర్య నిజాంసాగర్**



మహమ్మద్ నగర్ మండలంలోని గాలి పూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం గురువారం ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహిం చారు. విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం విగ్రహ ప్రతిష్టాపన చేశారు. భక్తులు, గ్రామం నుండే కాకుండా ఇతర గ్రామాల నుండి అధిక సం.ఖ్యలో తరలివచ్చి భక్తిశ్రద్ధలతో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తలేసేమియా రహిత దేశంగా తీర్చిదిద్దాలి

**సూర్య- బిక్కనూర్**



చిన్నారులలో రక్తహీనతతో పట్టిపీడిస్తున్న తలేసేమియా వ్యాధి రహిత దేశంగా తీర్చిది ద్దాలని మండల వైద్య ఆరోగ్య సిబ్బంది సూచించారు. గురువా రం తలేసేమియా వ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని అన్ని గ్రామాలలో ఉన్న ఆరోగ్య ఉప కేంద్రాలలో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో గ్రామస్తులతో కలిసి వైద్య సిబ్బంది తలెసేమియా వ్యాధిని తరిమికొడతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు దివ్య, ఎం.ఎల్.హెచ్.పి లు పూజ, ప్రశాంత్, నర్స్ కవిత, శ్రావణ్, ఆబిద్ అలీ, ఆరోగ్య సిబ్బంది, ఆయా గ్రామాల ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రతి రైతుకు యూనికోడ్ కేటాయింపు

**సూర్య వేల్పూర్**

ఆధార్ తో దేశంలోని ప్రతి పౌరునికి గుర్తింపు ఇచ్చినట్లుగానే ప్రతి రైతుకు 11 నెంబర్లతో విశిష్ట సంఖ్య (యూనికోడ్) ని కేటాయించాలని కేంద్రం నిర్ణయించిందని వ్యవసాయ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రేపు పోచంపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ వద్ద రైతులకు యూనికోడ్ ప్రక్రియ ప్రారంభం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజ్ చేయాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వ ఈ ప్రాజెక్టును చేపట్టడం జరుగుతుందని కావున ప్రతి ఒక్క రైతు రేపు అనగా తేదీ 09 నాడు ఉదయం 9:00 గంటలకు గ్రామ పంచాయతీ వద్ద రిజిస్ట్రేషన్ చేసుకొని 11 అంకెల విశిష్ట సంఖ్యను( రైతు ఐడి) పొందాలని తెలియజేశారు.రిజిస్ట్రేషన్ నమోదు ప్రక్రియ కు రైతుకు కావలసినవి ఆధార్ కార్డు నెంబర్ ఆధార్ కార్డుకు లింకు ఉన్న ఫోన్ నెంబర్ గల ఫోన్ తీసుకొని స్థానిక గ్రామపంచాయతీ వద్దకు రాగలరని కోరారు. ఈ రైతు నమోదు సంఖ్య రైతు ఐడి లేకపోతే పిఎం కిసాన్ తదుపరి విడత వచ్చే డబ్బుల కు అనర్హులవుతారని తెలియజేశారు. కావున రైతులు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు.

## మత్స్యశాఖ ఆధ్వర్యంలో బహిరంగ వేలం

**- జిల్లా మత్స్య శాఖ అధికారి**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో స్థానిక నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట గ్రామంలో మత్స్యశాఖ ఆధీనంలో ఉన్న కౌలాస్ నాలా ఫస్ట్ లీ (1434) సంవత్సరమునకు గాను రిజర్వాయర్లో చేపలు పట్టుటకు ఈనెల 14న బహిరంగ వేళము వేయడం జరుగుతుంది. మచ్చ విత్తన క్షేత్రం అచ్చంపేటలో జిల్లా కలెక్టర్ ఆదేశాల సారం బహిరంగ వేలం నిర్వహించడం జరుగుతుంది. ఈ వేళము లో పాల్గొన దలచిన మత్స్యకార సంఘ సభ్యులు 10,000/- రూపాయలు డిపాజిట్ గా జమ చేయవలసి ఉంటుంది. ఇట్టి రూపాయలు డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా మత్స్యశాఖ అధికారికి చెల్లించవలసి ఉంటుంది. మత్స్యశాఖ అధికారి పూచి కత్తు పేరుమీద నగదు డిమాండ్ డ్రాఫ్ట్ను అందజేసి బహిరంగ వేలంలో పాల్గొనవచ్చును.మరిన్ని వివరముల కొరకు మత్స్య శాఖ అధికారి కే.డోలి సింగ్ మత్స్య అభివృద్ధి అధికారి నిజాంసాగర్ గారికి సంప్రదించవలసి ఉంటుంది. మరిన్ని వివరాల కొరకు 99083 78776 ఫోన్ నెంబర్ను సంప్రదించాలి. గమనించాల్సిన విషయం ఏమిటంటే మత్స్య శాఖ కు చెల్లించిన డబ్బులు తిరిగి ఇవ్వబడవు అని మత్స్యశాఖ అధికారి తెలిపారు.ఈ విషయం మత్స్యకార సంఘ సభ్యులు గమనించగలరు.

# రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి కారకులు ఎవరు?

## - ప్రశాంత్ రెడ్డి దమ్ముంటే చర్చకు రా.. మేము సిద్ధంగా ఉన్నాం

**సూర్య కమ్మర్ పల్లి**

ఈ రోజు కమ్మార్పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుంకేట రవి గారి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు,రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ నిన్నటి రోజు ప్రశాంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి పైన చేసిన ఆరోపణలు ఆయన అహంకారానికి రాజకీయ అవివేకానికి నిదర్శనమని, రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా చేసి మిగులు బడ్జెట్ లో ఉన్న రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిన మాట నిజం కాదా అని ప్రశాంత్ రెడ్డి చెప్పాలని ,ప్రశాంత్ రెడ్డి ఎప్పుడు మాట్లాడిన ప్రభుత్వాన్ని విమర్శించడం తప్ప సలహాలు సూచనలు ఇచ్చింది లేదని, బిఆర్ఎస్ హయాంలో అన్ని వ్యవస్థల్ని, ఆర్థిక వ్యవస్థను విచ్ఛిన్నం చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం దానిని సరి చేస్తూ ముందుకు వెళుతున్న క్రమంలో ప్రశాంత్ రెడ్డికి వత్తాసు పలికే కొందరు ఉద్యోగులతో ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తే ఉద్యోగులకు చాలా చేశాను అనే ఉద్దేశంలో ముఖ్యమంత్రి గారు అలా మాట్లాడడం జరిగిందని, గతంలో బిఆర్ఎస్ అధికారంలో



ఉన్నప్పుడు ఉద్యోగులను గేటు ముందర నిల్చోబెడితే ప్రస్తుతం రేవంత్ రెడ్డి గారు ఇప్పటికే మూడు నుండి నాలుగు సార్లు ఉద్యోగులతో చర్చలు జరిపిన మాట వాస్తవం కాదా అని మానాల మోహన్ రెడ్డి అన్నారు. ఉద్యోగుల సమస్యల పట్ల ప్రభుత్వానికి సానుభూతి ఉంది అని కానీ ఆర్థిక ఇబ్బందుల వల్ల ముఖ్యమంత్రి గారు అలా మాట్లాడడం జరిగిందని ఆయన అన్నారు. గతంలో బి ఆర్ ఎస్ హయాంలో రాష్ట్రం ఆర్థికంగా విచ్ఛిన్నం అవుతున్న సందర్భంలో పాలకవర్గంలో మంత్రులుగా ఉన్న కేటీఆర్ హరీష్ రావు ప్రశాంత్ రెడ్డి ఎందుకు బాధ్యత వహించడం లేదు చెప్పాలని ఆయన అన్నారు. ప్రశాంత్ రెడ్డి తప్పుడు మాటలతో ప్రజలను మభ్య పెట్టాలని చూస్తే గ్రామాలలో తిరగకుండా చేస్తామని, ప్రశాంత్ రెడ్డికి ప్రజల పైన చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వం ఏ విషయంలో విఫలమైందో చెప్పాలనుకుంటే చర్చకు వేదిక నిర్ణయించి తెలుపాలని మేము చర్చకు సిద్ధంగా ఉన్నామని మానాల మోహన్ రెడ్డి సవాల్ విసిరారు. చర్చకు సవాల్ ను స్వీకరించలేని ప్రశాంత్ రెడ్డి తప్పుడు మాటలు మాట్లాడడం సరైనది కాదు అని, ప్రశాంత్ రెడ్డిని ప్రజలు హీనంగా చూసే రోజులు వస్తాయని మానాల మోహన్ రెడ్డి అన్నారు. 10 సంవత్సరాలు అధికారంలో రాజ భోగాలు అనుభవించిన ప్రశాంత్ రెడ్డి ఇప్పుడు గ్రామాలలోకి వెళితే ఎవరూ పట్టించుకోవడం లేదని దురుద్దేశంతో కాంగ్రెస్ పార్టీపై బురద చల్లే ప్రయత్నం చేస్తు న్నాడని దానిని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండి స్తుంది అని ఆయన అన్నారు. ప్రశాంత్ రెడ్డికి ప్రజలపై చిత్తశుద్ధి ఉంటే గడిచిన పది సంవత్స రాల కాలంలో టిఆర్ఎస్ చేసిన అభివృద్ధిపై కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 15 నెలలు మేము చేసిన అభివృద్ధిపై మేము చర్చకు సిద్ధంగా ఉన్నా మని ప్రజావేదిక ఏర్పాటు చేసి బహిరంగ చర్చకు రావాలని ప్రశాంత్ రెడ్డికి మానాల మోహన్ రెడ్డి సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర NSUI ప్రధాన కార్యదర్శి వేణు రాజ్,కమ్మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెం నరసయ్య,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భూచయ్య,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆడేమ్ గంగాప్రసాద్,కిషన్ సెల్ జిల్లా ఉపా ధ్యక్షులు పడిగేల ప్రవీణ్,బూచి మల్లయ్య, సుంకేట శ్రీనివాస్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## చర్చిలో సండే స్కూల్ ప్రోగ్రాం ప్రారంభం

**సూర్య వేల్పూర్**



మండలంలోని పడగల్ గ్రామంలో సీ ఎస్ ఐ చర్చి లో సండే స్కూల్ వేసవి కాలపు రెండు రోజుల తరుగతులను సంఘ కాపరి రెవ యన్ ప్రేమ్ రాజ్ ప్రారంభిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు పిల్లలని వేసవి కాలంలో ఎండలో తిప్పకుండ తల్లీ తండ్రులు జాగ్రత్తలు పాటించాలని వారు అన్నారు. ప్రతి సంవత్సరం ఈ వేసవికాలంలో క్యాంపు ని నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రంలో రెవ మేషక్ సండే స్కూల్ డైరెక్టర్ తబిత, సెక్రటరీ రాహుల్, టీచర్స్ ప్రభావతి, లావణ్య, వర్ష, వాలెంటీర్స్ అమూల్య, అఖిల, లలిత, స్రవంతి, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా శక్తి భవన నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

### - జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



మహిళా శక్తి భవన నిర్మాణం పనులు వేగవం తం చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. కలెక్టరేట్ వెనుక భాగం లో నిర్మిస్తున్న మహిళాశక్తి భవనం పనులను గురువారం రోజున కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళాశక్తి భవన నిర్మాణం పనులు వేగవంతం చేయాలని అన్నారు. నిర్మాణం పనులను పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు 5 కోట్ల రూపాయలతో పనులు నిర్వహిస్తున్నారని తెలిపారు. భవన నిర్మాణం పనులు నాణ్యతతో చేపట్టాలని, నిర్ణీత గడువులోగా నిర్మాణం పనులు పూర్తిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, చందర్, పంచాయతీ రాజ్ ఈఈ దుర్గా ప్రసాద్, ఇతర ఇంజనీర్లు, గ్రామీణాభివృద్ధి అధికారులు పాల్గొన్నారు.

## లైసెన్సుడ్ సర్వేయర్లకు శిక్షణ దరఖాస్తులు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



రెవిన్యూ అడ్మినిస్ట్రేషన్, సర్వే మరియు ల్యాండ్ రికార్డ్స్ విభాగాని కి సహాయపడటానికి రాష్ట్రంలో దాదాపు 5000 లైసెన్సు పొందిన సర్వేయర్లకు శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వం యోచిస్తున్నదనీ, అర్హత కలిగిన వారు మీ సేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే ప్రభుత్వం వార్తా పత్రికలలో నోటిఫికేషన్ జారీచేయబడిందని, ఈ నెల 5 నుండి 17 వరకు రాష్ట్ర వ్యాప్తంగా మీ సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తులను స్వీకరించడం జరుగుచున్నదని తెలిపారు. జిల్లాలో అర్హత కలిగిన సర్వేయర్లు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఇంటర్ గణితంలో 60% మార్కులు సాధించిన వారు, ఐ.టి.ఐ డ్రాఫ్ట్స్ మెన్ (సివిల్) డిప్లొమా (సివిల్), బీటెక్(సివిల్) లేదా సమానమైన అర్హత గలవారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఎంపిక చేయబడిన ఇట్టి సర్వేయర్లకు ఈ నెల 26 నుండి జూలై 26 వరకు 50 పని దినాలు శిక్షణ కార్యక్రమాలు ఇవ్వబడుతాయని ఆ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి అర్హత కలిగిన వారు మీ సేవా కేంద్రాల ద్వారా ఈ నెల 17 లోగా దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కోర్టు దిక్కారం కేసులో ముగ్గురు రిమాండ్

**సూర్య,లింగంపేట్**

కోర్టు ధిక్కారం కేసులో గురువారం ముగ్గురు వ్యక్తులను రిమాండ్ కు పంపినట్లు ఎస్సై వెంకట్ రావ్ తెలిపారు.లింగంపేట్ మండలంలోని మాలోత్ తాండ మాలోత్ రవిని, నల్లమడుగు చిన్న తండా లో మాలోత్ గోపాల్,ముంబాజిపేట్ తాండలో గుగులోత్ సురేష్,ల పై కోర్టులో కేసు ఉన్నందున వీరు కోర్టుకు హాజరు కాక పోవడంతో వీరిపై కోర్టు వారు నాన్ బేయిలబుల్ వారంటే జరి చేశారన్నారు.ఎస్పీ ఆదేశాల మేరకు వీరందరికీ నాన్ బెయిలబుల్ వారెంట్ జారీచేసి వీరిని రిమాండ్ కు పంపడం జరిగిందన్నారు.

## దొంగతనాలు నివారించుటకు కళాబృందంతో అవగాహన

**సూర్య,లింగంపేట్**



వేసవిలో దొంగతనాలు నివారించుటకు కళాబృందం తో అవగాహన కల్పించినట్లు లింగంపేట్ ఎస్సై వెంకట్రావు తెలిపారు.గురువారం జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు లింగంపేట్ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద కళాబృందం నిర్వహించినట్లు పేర్కొన్నారు. వేసవిలో ఏదైనా ఊరెళ్ళినప్పుడు నగలు, డబ్బులు,వెంట పట్టుకెళ్లాలని వాహనాలు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కళాబృందం నిర్వహించారు.ఆడవారు ఆకతాయిల విషయంలో షీ టీం ను సంప్రదించాలని సైబర్ నేరగాళ్లకు మన వ్యక్తిగత వివరాలు తెలుప కూడదని మీ ఫోన్ కి వచ్చే ఓటిపిని ఎవరితో షేర్ చేయకూడదని,నేరాల పట్ల టోల్ ఫ్రీ నెంబర్ 1930 కాల్ చేసి వినియోగించుకోవాలని అవగాహన కల్పించారన్నారు.ఈ కార్యక్రమంలో పీఎస్ సిబ్బంది,కళాబృందం పాల్గొన్నారు.

## ఘనంగా రేణుక ఎల్లమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన

**సూర్య నిజాంసాగర్**

మహమ్మద్ నగర్ మండలంలోని గాలి పూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం గురువారం ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహిం చారు. విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం విగ్రహ ప్రతిష్టాపన చేశారు. భక్తులు, గ్రామం నుండే కాకుండా ఇతర గ్రామాల నుండి అధిక సం.ఖ్యలో తరలివచ్చి భక్తిశ్రద్ధలతో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రతి రైతుకు యూనికోడ్ కేటాయింపు

**సూర్య వేల్పూర్**

ఆధార్ తో దేశంలోని ప్రతి పౌరునికి గుర్తింపు ఇచ్చినట్లుగానే ప్రతి రైతుకు 11 నెంబర్లతో విశిష్ట సంఖ్య (యూనికోడ్) ని కేటాయించాలని కేంద్రం నిర్ణయించిందని వ్యవసాయ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రేపు పోచంపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ వద్ద రైతులకు యూనికోడ్ ప్రక్రియ ప్రారంభం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజ్ చేయాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వ ఈ ప్రాజెక్టును చేపట్టడం జరుగుతుందని కావున ప్రతి ఒక్క రైతు రేపు అనగా తేదీ 09 నాడు ఉదయం 9:00 గంటలకు గ్రామ పంచాయతీ వద్ద రిజిస్ట్రేషన్ చేసుకొని 11 అంకెల విశిష్ట సంఖ్యను( రైతు ఐడి) పొందాలని తెలియజేశారు.రిజిస్ట్రేషన్ నమోదు ప్రక్రియ కు రైతుకు కావలసినవి ఆధార్ కార్డు నెంబర్ ఆధార్ కార్డుకు లింకు ఉన్న ఫోన్ నెంబర్ గల ఫోన్ తీసుకొని స్థానిక గ్రామపంచాయతీ వద్దకు రాగలరని కోరారు. ఈ రైతు నమోదు సంఖ్య రైతు ఐడి లేకపోతే పిఎం కిసాన్ తదుపరి విడత వచ్చే డబ్బుల కు అనర్హులవుతారని తెలియజేశారు. కావున రైతులు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు.

## మత్స్యశాఖ ఆధ్వర్యంలో బహిరంగ వేలం

### - జిల్లా మత్స్య శాఖ అధికారి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో స్థానిక నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట గ్రామంలో మత్స్యశాఖ ఆధీనంలో ఉన్న కౌలాస్ నాలా ఫస్ట్ లీ (1434) సంవత్సరమునకు గాను రిజర్వాయర్లో చేపలు పట్టుటకు ఈనెల 14న బహిరంగ వేళము వేయడం జరుగుతుంది. మచ్చ విత్తన క్షేత్రం అచ్చంపేటలో జిల్లా కలెక్టర్ ఆదేశాల సారం బహిరంగ వేలం నిర్వహించడం జరుగుతుంది. ఈ వేళము లో పాల్గొన దలచిన మత్స్యకార సంఘ సభ్యులు 10,000/- రూపాయలు డిపాజిట్ గా జమ చేయవలసి ఉంటుంది. ఇట్టి రూపాయలు డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా మత్స్యశాఖ అధికారికి చెల్లించవలసి ఉంటుంది. మత్స్యశాఖ అధికారి పూచి కత్తు పేరుమీద నగదు డిమాండ్ డ్రాఫ్ట్ను అందజేసి బహిరంగ వేలంలో పాల్గొనవచ్చును.మరిన్ని వివరముల కొరకు మత్స్య శాఖ అధికారి కే.డోలి సింగ్ మత్స్య అభివృద్ధి అధికారి నిజాంసాగర్ గారికి సంప్రదించవలసి ఉంటుంది. మరిన్ని వివరాల కొరకు 99083 78776 ఫోన్ నెంబర్ను సంప్రదించాలి. గమనించాల్సిన విషయం ఏమిటంటే మత్స్య శాఖ కు చెల్లించిన డబ్బులు తిరిగి ఇవ్వబడవు అని మత్స్యశాఖ అధికారి తెలిపారు.ఈ విషయం మత్స్యకార సంఘ సభ్యులు గమనించగలరు.

## నిజాంసాగర్ లో అలరించిన కుస్తీ పోటీలు

**సూర్య నిజాంసాగర్**

మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన కుస్తీ పోటీలు రసవత్తరంగా కొనసాగి అందరిని అలరించి ఆకట్టుకున్నాయి. కుస్తీ పోటీలో పాల్గొ నేందుకు వివిధ గ్రామాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావడంతో కుస్తీ పోటీలు రసవ త్తరంగా కొనసాగాయి ఈ పోటీల్లో గెలుపొ ందిన విజేతలకు డబ్బులను నగదు బహుమతిగా అందజేశారు.